ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 21.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్టీసి కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సమస్యల పరిష్కారానికి నలుగురు అధికారులతో కమిటీ వేశామని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

2. ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేసింది. కొత్త నిబంధనలు మే 2026 నుంచి అమలులోకి రానున్నాయి.

3. బిజేపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్ లో ఈనెల 23వ తేది నుంచి జన ఆక్రోశ్ పాదయాత్ర చేపట్టనున్నారు.

4. రాష్ట్రంలో రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదారాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

**PONNAM:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలపై ఆధారపడుతున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటం ప్రభుత్వం, సిబ్బంది బాధ్యత అని అన్నారు. కార్మికుల డిమాండ్లను సమగ్రంగా పరిశీలించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని,

రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆర్థిక, కార్మిక శాఖల అధికారులు, సంస్థ ఎండీ సభ్యులుగా ఉన్న ఈ కమిటీ నాలుగు వారాల్లో నివేదిక సమర్పిస్తుందని మంత్రి తెలిపారు. కార్మిక సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను నేరుగా ఈ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు.

**BYTE … PONNAM**

సంస్థను కాపాడుకుంటూనే ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కమిటీ నివేదిక అందిన తర్వాత, రవాణా మంత్రి, ఉప ముఖ్యమంత్రి కలిసి ఆ నివేదికను సమీక్షించి తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

**DESK**

**G.O**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సర్వీస్ నిబంధనలు, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జీవో నంబర్ 66 ద్వారా ఒక అధికారిక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన పనిచేస్తుంది. ఈ కమిటీలో కీలక సభ్యులుగా కార్మిక, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు ఉంటారు. అలాగే TGSRTC మేనేజింగ్ డైరెక్టర్ ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఉద్యోగులు అందజేసిన అన్ని వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన సిఫార్సులతో కూడిన సమగ్ర నివేదికను నాలుగు వారాల్లోగా ప్రభుత్వానికి సమర్పించాలని ఈ ప్యానెల్‌ను ఆదేశించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం.

డెస్క్

**BAN:**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ మే 1 నుండి మే 31, 2026 వరకు గడువు నిర్ణయించింది. ఈ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. దీని ప్రకారం 2026 జనవరి 1 నాటికి ఒకే చోట మూడేళ్ల

సర్వీసు పూర్తి చేసుకున్న వారు బదిలీలకు అర్హులు కాగా, నాలుగేళ్ల సర్వీసు నిండిన వారికి తప్పనిసరిగా బదిలీ వర్తిస్తుంది. ఈ బదిలీల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం వెబ్ కౌన్సెలింగ్ పద్ధతిని ప్రవేశపెట్టింది. అయితే ప్రతి క్యాడర్‌లో గరిష్టంగా 40 శాతం మందిని మాత్రమే బదిలీ చేసేలా నిబంధన విధించారు. బదిలీల విషయంలో మానవీయ కోణంలో కొన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించారు. ముఖ్యంగా భార్యాభర్తలు, పదవీ విరమణకు దగ్గరగా ఉన్నవారు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, దివ్యాంగులైన పిల్లలు ఉన్న ఉద్యోగులకు ప్రాధాన్యత లభిస్తుంది. ఈ బదిలీల ప్రక్రియను పర్యవేక్షించడానికి జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. మే 31వ తేదీతో ఈ ప్రక్రియ ముగియనుండగా, జూన్ 1 నుండి బదిలీలపై తిరిగి నిషేధం అమలులోకి వస్తుంది.

**DESK**

**పాదయాత్ర**

ఈనెల 23వ తేదీన హైదరాబాద్‌లో జన ఆక్రోశ పాదయాత్ర నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ యాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీ కార్యాలయం నుండి ఇందిరా పార్క్ వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని, ఇది మహిళల ప్రగతిని అడ్డుకోవడమేనని రామచందర్ రావు విమర్శించారు.

డెస్క్

**RAJANNA SIRICILLA:**

రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం,

రాచర్ల  బొప్పాపూర్ గ్రామంలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ధాన్యం కుప్పలు, తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకోవాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సరైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**PTC, RS**

**KOMATIREDDY:**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, రాబోయే 10 రోజుల్లో రబీ ధాన్యం సేకరణ పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి రబీ ధాన్యం సేకరణపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ నియోజకవర్గంలో రోజుకు 10 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం సేకరణ పెంచాలని, దీని కోసం కేంద్రాలకు అదనపు లారీలను పంపించాలని ఆదేశించారు. వేసవి ఎండల కారణంగా ధాన్యం సేకరణ వారానికి ఏడు రోజులు 24 గంటల పాటు జరగాలని ఇందుకోసం రాత్రి, పగలు ఫ్లడ్ లైట్ల వెలుగులలో కూడా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు.

పిటిసి, నల్గొండ

**RAVINDRA:**

కామారెడ్డి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన కామారెడ్డి మండలం గర్గుల్, గోకుల్ తాండాలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించి, వరి ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని సహించేది లేదని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని హెచ్చరించారు.

**PRC, KMR**

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో రానున్న రెండు రోజుల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. అయితే, గరిష్ట ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని, ఎండ తీవ్రత కొనసాగుతుందని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మెదక్ జిల్లాల్లో వడగళ్ల వానతో పాటు ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో కూడా మెరుపులు, బలమైన గాలులతో కూడిన వాతావరణం నెలకొనే అవకాశం ఉందని తెలిపింది.

డెస్క్

**అది శ్రీనివాస్**

సన్న వడ్లు పండించే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ పేర్కొన్నారు. అనుపురం, ధర్మారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

ముఖ్యమంత్రి రైతులకు పెద్ద పీట వేస్తున్నారన్నారని, రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**ఎంపీ డీకే అరుణ**

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకోవడం దురదృష్టకరమని ఎంపీ

డీకే అరుణ విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ...

బైట్ ... డికే అరుణ

కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించడం ద్వారా తమ చిత్తశుద్ధినీ బయటపెట్టుకున్నాయని ఆమె పేర్కొన్నారు.

పిటిసి, మహబూబ్ నగర్

**KADIYAM:**

జనగామ జిల్లా, పెల్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలోనే మొట్ట మెదటి సారిగా రాష్ట్రంలోని 1 కోటి 10 లక్షల కుటుంబాలకు ఇందిరా భీమా పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు వెల్లడించారు.

**PTC, JGN**

**SURYAPET:**

ఈనెల 26 నుండి ప్రారంభమయ్యే గృహగణన సందర్భంగా ప్రతి ఉద్యోగి స్వచ్ఛందంగా తన కుటుంబ వివరాలు వెల్లడించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

**PTC, NLG**

**AMARNATH YATRA:**

మేడ్చల్ మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అమర్నాథ్ యాత్రీకుల కోసం వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. రాధా ప్రకటించారు.

**DESK**

**RAGHUNANDAN RAO:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ల బంధం చూడడానికి విడివిడిగా ఉన్నా చర్యలు మాత్రం ఒకేలా ఉండే అవిభక్త కవలలు లాంటిదని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు విమర్శించారు.

**DESK**



**<u>RAJANNA SIRCILLA:</u> Rajanna Sircilla Additional Collector Gaddam Nagesh encouraged farmers to utilize government grain procurement centers during his visit to Racherla Boppapur village in Yellareddypet Mandal. While inaugurating a center established under the IKP, he inspected grain heaps and moisture levels to ensure quality standards. He instructed procurement center organizers to facilitate a seamless process for farmers without any inconveniences. Furthermore, he directed rice millers to unload the grain promptly to avoid delays. His visit emphasized the administration's commitment to supporting the farming community through organized and efficient official procurement channels throughout the district. PTC/RS 10**

**<u>RAVINDRA:</u> Civil Supplies Commissioner Stephen Ravindra directed Kamareddy district officials to accelerate the paddy procurement process and ensure timely payments to farmers. During his inspection of purchase centers in Gargul and Gokul Thanda, he reviewed operations and warned against any delays that might inconvenience the farming community. He instructed officials to promptly update details in OPMS tablets to facilitate swift financial settlements. While acknowledging that 35,300 metric tons have been procured so far, the Commissioner emphasized maintaining transparency and efficiency. He concluded by urging authorities to uphold farmer trust through proactive management and regular problem-solving at the ground level. PTC/KMR 10**

**<u>KADIYAM:</u> Station Ghanpur MLA and former Deputy CM Kadiyam Srihari today inaugurated Indiramma houses, CC roads, and a grain procurement center in Veldi village, Raghunathapalli Mandal. He highlighted that Telangana's welfare schemes, including the pioneering Indira Bima insurance offering 5 lakh rupees to white ration card holders, significantly benefit poor families. Srihari noted that 1.5 crore rupees were sanctioned for village development over two years. He also announced a 14.25 crore rupee double-road project from Raghunathapalli to Ashwaraopalli and instructed officials to prepare proposals**

**for a new bridge, reaffirming his commitment to local infrastructure and public welfare. PTC/JGN 9**



**<u>PADYATRA:</u> BJP State President N. Ramchander Rao has announced a "Jan Akrosh Padyatra" in Hyderabad on April 23 to protest the Congress party's alleged anti-women policies. The march, scheduled from the GHMC office to Indira Park, aims to condemn the Congress and its "Indi Alliance" partners for opposing the Nari Shakti Vandan Adhiniyam introduced by Prime Minister Narendra Modi. Rao accused the opposition of obstructing women's progress for decades and politicizing historic legislative representation for women. He stated that the rally serves to expose the perceived hypocrisy of those who have stifled women's empowerment. He urged women across Telangana to participate in large numbers to demonstrate their outrage and stand in solidarity against these restrictive political stances. DESK 11**

**<u>GO:</u> The Telangana government issued G.O.Ms.No.66, establishing an official committee to address TGSRTC employees' service conditions and grievances. Chaired by the Special Chief Secretary of Transport, the panel includes top officials from Labour and Finance, alongside the TGSRTC Managing Director as convenor. This committee is mandated to evaluate all representations thoroughly and submit a comprehensive report with recommendations to the government within four weeks. This move aims to resolve long-standing employee issues systematically. DESK 8**

**<u>PONNAM:</u> Transport Minister Ponnam Prabhakar stated that the government is positively inclined toward resolving TGSRTC employees' demands to ensure passengers face no hardships. He highlighted the formation of a four-member committee to evaluate all grievances and urged union representatives to present their issues directly to the panel. Minister Prabhakar emphasized that since the RTC serves as a lifeline for 65 lakh daily commuters, it is the collective responsibility of the staff and government to maintain services. He assured that he and the Deputy Chief Minister would review the committee's report to resolve issues, prioritizing the protection of the corporation, employee welfare, and public convenience. DESK 10 (BYTE-PONNAM(TELUGU))**